భువనగిరి కోర్టులో మాట్లాడుతున్న రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి

# రాజీమార్గంతోనే సత్సంబంధాలు

- రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి

రామన్నపేట : మెగా లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జడ్జి శిరీష

భువనగిరి అర్బన్, మార్చి 8 : రాజీ మార్గంతో సమాజంలో సంబంధాలు మెరుగుపడతాయని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎస్.పంచాక్షరి అన్నారు. భువనగిరి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను ఆమె పర్యవేక్షించి మాట్లాడారు. సివిల్ కేసులో రాజీ పడితే కోర్టు రుసుము కూడా వాపస్ పొందవచ్చునన్నారు. వివాదాల పరిష్కారానికి లోక్ అదాలత్ చట్టం మంచి మార్గమని సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 12 సివిల్, 2,231 క్రిమినల్, 27 ప్రీ లిటిగేషన్, ఈ-చలానా 22,591 అన్నీ కలిపి మొత్తం 24,861 కేసులు పరిష్కరించినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు, కార్యదర్శి వి. మాధవీలత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్యామసుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరినాథ్; ఏపీపీలు సౌజన్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### రాజీ మార్గంతో కేసులను పరిష్కరించుకోవాలి : జడ్జి శిరీష

రామన్నపేట : క్షణికావేశంలో జరిగిన గొడవలకు కక్ష సాధింపులకు వెళ్లకుండా రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష తెలిపారు. శనివారం మండలకేంద్రంలో మెగా లోక్‌అదాలత్‌ను నిర్వహించి క్రిమినల్, సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, లిటిగేషన్ కేసులను పరిష్కరించారు. లోక్ అదాలత్‌లో 165 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భారత శిక్షణ అధ్యక్షుడు ఎంఏ మజీద్, న్యాయవాదులు జినుకల ప్రభాకర్, మామిడి వెంకట్‌రెడ్డి, దంతూరి సత్తయ్య, నోముల స్వామి, రమేశ్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్య పాల్గొన్నారు.

# రేవంత్ పాలనలో రైతులు ఆగమైతున్నరు

- పాడిరైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించని అసమర్థ ప్రభుత్వం
- వ్యవసాయ రంగాన్ని గాలికొదిలేశారు
- చంద్రబాబు కాలాన్ని గుర్తు తెస్తున్న రేవంత్ పాలన
- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

భువనగిరికలెక్టరేట్, మార్చి 8 : సీఎం రేవంత్ పాలనలో రైతులు ఆగమైపోతున్నారని, పాడిరైతుల పెండింగ్ బిల్లులు చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. మండలంలోని పలు గ్రామాల్లో పంట నష్టపోయిన రైతుల పొలాలను శనివారం వారు పరిశీలించి నాగిరెడ్డిపల్లి గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు, పాడిరైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధపడుతున్నారంటే రాష్ట్రంలో ఎంతటి రాక్షస పాలన కొనసాగుతుంతో అర్థం చేసుకోవాలన్నారు. గత మూడు నెలలుగా పాడి రైతులకు బిల్లులు చెల్లించడం లేదని, వారం రోజుల్లో చెల్లించకుంటే పాడిరైతులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎండిన పొలాలే కనపడుతున్నాయని, పంటలో జీవాలు మేస్తుంటే గుండె తరుక్కు పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయం దండుగ అంటూ రైతులను పట్టించుకోలేదని, ఆయన శిష్యుడు సీఎం రేవంత్ కూడా చంద్రబాబు అడుగు జాడల్లోనే నడుస్తున్నాడని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగ చేసి రైతును రాజును చేశాడని గుర్తు చేశారు. ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేయకున్నా.. ఉన్న ప్రాజెక్టులతో రైతుల పొలాలకు సాగునీరందించాలన్నారు. అధికారులతో సమగ్రంగా పంట నష్టాన్ని అంచనా వేయించి, ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. భువనగిరి ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకొచ్చి బస్వాపురం రిజర్వాయర్‌ను నింపాలన్నారు.

బస్వాపురాన్ని పూర్తిస్థాయిలో నింపి హైలెవల్ కెనాల్ నుంచి శామీర్‌పేట వాగును నింపితే నియోజకవర్గం పచ్చగా మారుతుందన్నారు. ఇదే విషయాన్ని గతంలో ఎమ్మెల్యే అనీల్‌కుమార్‌రెడ్డికి కూడా సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు జనగాం పాండు, ఏవీ కిరణ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీనారాయణగౌడ్, కేశవపట్నం రమేశ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్క రాఘవేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, అబ్బగాని వెంకట్‌గౌడ్, కస్తూరి పాండు, నీల ఓంప్రకాశ్ గౌడ్, ఈర్ల కృష్ణ, సుబ్బూరు రమేశ్, సిలువేరు మధు, పెంట నితిన్, బాత్క అశోక్, పాశం మహేశ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ధర్నా కరపత్రం ఆవిష్కరిస్తున్న శ్రీశైలం

## పాల రైతుల మహాధర్నాను విజయవంతం చేయాలి : శ్రీశైలం

బొమ్మలరామారం, మార్చి 8 : ఈ నెల 11న జిల్లా కలెక్టరేట్ ఎదుట పాలరైతులు నిర్వహించే మహాధర్నాకు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ర్యాకల శ్రీశైలం అన్నారు. శనివారం మర్యాల గ్రామంలో మహాధర్నా కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. పంటల సాగు తరువాత రైతుకు అధిక ఆదాయం వస్తున్న రంగం పాడి పరిశ్రమే అన్నారు. డెయిరీలు రూ. కోట్ల అప్పుల్లో ఉన్నాయని చెప్పి రైతులకు పాల బిల్లులు చెల్లించడం లేదని మండి పడ్డారు. జిల్లాలో మదర్ డెయిరీ పరిధిలో 24 చిల్లింగ్ కేంద్రాల్లో 435 పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాల ద్వారా రోజుకు 1.50లక్షల లీటర్లు, విజయ డెయిరీ పరిధిలో 5వేలకు పైగా సంఘాల నుంచి రోజుకు 3.5లక్షల లీటర్ల పాలను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు డెయిరీలపై 1.30లక్షల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. అప్పుల సాకు చూపి డెయిరీలను మూసేస్తామని చైర్మన్ ప్రకటించడం బాధ్యతరాహిత్యమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం పాల డెయిరీలకు ప్రత్యేక గ్రాంట్‌ను ప్రకటించి రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో మర్యాల పాల ఉత్పత్తి సహకార సంఘం చైర్మన్ బండ లక్ష్మి, రైతులు శ్రీశైలం, ముద్దం పెంటమ్మ, గాదిరెడ్డి మౌనిక, విజయ, కరుణాకర్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### పాడి రైతులకు బిల్లులు చెల్లించాలి : యాదయ్య

ఆత్మకూరు (ఎం) : మదర్, విజయ డెయిరీ కేంద్రాల్లో పాలు పోస్తున్న పాడి రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలని రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి మారుపాక యాదయ్య అన్నారు. ఈ నెల 11న కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వేముల భిక్షం, తుమ్మలగూడెం యాదయ్య, మల్లయ్య, శ్రీనివాస్, శంకరయ్య, కుమార్, నరేశ్, షకీల్, పరశురాములు, ఐలమ్మ, సోమక్క, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభలను జయప్రదం చేయాలి : సత్యనారాయణ

వలిగొండ : వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పద్మశాలి నాయకులు

వలిగొండ, మార్చి 8 : హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నేడు నిర్వహించే 17వ అఖిల భారత పద్మశాలి మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు తౌటం నరహరి, సాయిని యాదగిరి, ఐటిపాముల ప్రభాకర్, దొంత శంకరయ్య, గర్దాసు నరసింహ, గంజి బాలనర్సింహ, కుమార్, మిర్యాల భాస్కర్, వెంకటేశం పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మహమ్మాయి బీసీ కాలనీలో హలో పద్మశాలి చలో హైదరాబాద్ పోస్టర్‌ను చేనేత నాయకులు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భారత బాలరత్నం, నాయకులు గుండు పాండు, వలందాసు ప్రవీణ్, ముసునూరి యాదగిరి, మంగళపల్లి రమేశ్, భోగ నరసింహ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్లను నియమించాలి : డీవైఎఫ్ఐ

పీహెచ్‌సీలో సమస్యలు తెలుసుకుంపటన్న డీవైఎఫ్ఐ నాయకులు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 8 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లను నియమించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీహెచ్‌సీని శనివారం సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటల ఆస్పత్రిలో ఒక్క మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఉండటంతో ప్రజలకు వైద్యం పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌ను నియమించాలని, పీహెచ్‌సీని 30 పడకల దవాఖానాగా అప్‌డేట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దుబ్బాక జగన్, మంచాల మధు, లక్ష్మీపతి, బుగ్గ లక్ష్మయ్య, యాదగిరి, చిన్నిపాక సన్నీ, దేవిగారి మహేశ్ పాల్గొన్నారు.

## ఢిల్లీ ధూంధామ్‌కు కళాకారులు తరలి రావాలి : పరశురామ్

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరి అర్బన్, మార్చి 8 : బీఆర్.అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని కోరుతూ మార్చి 26న ఢిల్లీలో నిర్వహించనున్న ధూంధామ్ కార్యక్రమానికి కవులు, కళాకారులు తరలి రావాలని అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జెర్రిపోతుల పరశురామ్ అన్నారు. పట్టణంలోని సర్వాయి పాపన్న భవన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో చలో ఢిల్లీ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు బట్టు రాంచంద్రయ్య, సాయికుమార్, శివ, ఆశీర్వాదం, సురేశ్, రాజు పాల్గొన్నారు.

## లైంగికదాడి నిందితుడిని కఠినంగా శిక్షించాలి : మల్లేశం

లైంగికదాడి ఘటనను నిరసిస్తున్న సీఐటీయూ నాయకులు

బీబీనగర్, మార్చి 8 : జగిత్యాల జిల్లాలో దళిత ఆశ కార్యకర్తపై ఫిబ్రవరి 27న లైంగికదాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, బాధితురాలికి సత్వర న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి సంఘం ఆధ్వర్యంలో నిందితుడిని శిక్షించాలని శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ నిందితుడిని వెంటనే ఎస్సీ, ఎస్టీ చట్టంలోని సెక్షన్ల ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యురాలు పొట్ట యాదమ్మ, నాయకులు మంద కిరణ్, ఆశ నాయకురాళ్లు ఉడుత భవాని, అనురాధ, లావణ్య స్వప్న, పొట్ట నర్సమ్మ, మైసమ్మ, లింగమ్మ, సుగుణ పాల్గొన్నారు.

## రేపు ప్రజావాణి : కలెక్టర్

భువనగిరి కలెక్టరేట్, మార్చి 8 : ఈనెల 10న సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీన్న ఎన్నికల కారణంగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన నేపథ్యంలో ఈ నెల 10 నుంచి ప్రజావాణి యధావిధిగా సాగుతుందని ఆయన తెలిపారు.

### నేడు గుండాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుండాల, మార్చి 8 : నేడు మండల కేంద్రంతో పాటు పాచిల్ల, నూనెగూడెం, గంగాపురం, మాసాన్‌పల్లి, రామారం, మరిపడిగ గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ ఏఈ అంబాల నరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ 33/11 కేవీ మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరాఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

### రోడ్డు పక్కకు దూసుకెళ్లిన కారు

మోటకొండూర్, మార్చి 8 : భువనగిరి పట్టణానికి చెందిన జామ జయశంకర్ ఆత్మకూర్ (ఎం) మండలంలోని పల్లెర్ల ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు. శనివారం భువనగిరి నుంచి పాఠశాలకు వెళ్తుండగా భువనగిరి- మోత్కూర్ ప్రధాన రహదారిలో మోటకొండూర్ మండల పరిధిలోని కాటేపల్లి గ్రామ సమీపంలో గల బ్రిడ్జి వద్దకు రాగానే కారు అదుపుతప్పి పక్కనున్న బీడు భూమిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో జయశంకర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్సింహ

## ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం చెల్లించాలి : సీపీఎం

భువనగిరి అర్బన్, మార్చి 8 : జిల్లా వ్యాప్తంగా ఎండిన పంట పొలాలను అధికారులు పరిశీలించి ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం చెల్లించాలని సీ పీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సుందరయ్య భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్కో ఎకరానికి రైతులు రూ.30వేలు ఖర్చు చేశారని అవి ఎండిపోవడంతో కన్నీరు పెడుతున్నారన్నారు. రానున్న బడ్జెట్‌లో బస్వాపురం ప్రాజెక్టుకు రూ.350 కోట్లు కేటాయిస్తే ప్రాజెక్టు పూర్తవుతుందని, దీంతో జిల్లాలోని సగం మండలాలకు సాగునీరు అందుతుందన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే పోరుబాటలో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలతో పాటు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, అబ్దుల్లాపురం వెంకటేశ్, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, యాదగిరి, పాండాల అంజయ్య, సిద్దిరాజు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామన్నపేట, మార్చి 8 : మండలంలోని నీర్నెంముల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1999 నుంచి 2006 సంవత్సర కాలంలో చదువుకున్న ఏడో తరగతి విద్యార్థులు 19 ఏండ్ల తరువాత శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శారద, వెంకన్న, ఝాన్సీ, రూప, భాస్కరాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంఘం సభ్యత్వాన్ని అందిస్తున్న రామచంద్రారెడ్డి

## రైతు భరోసా పేరుతో మోసం చేసిన ప్రభుత్వం : రామచంద్రారెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మార్చి 8 : ప్రభుత్వం రైతు భరోసా ఇస్తామని చెప్పి ఏడాది పాటు కాలయాపన చేసిందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోట రామచంద్రారెడ్డి మండిపడ్డారు. మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో శనివారం రైతు సంఘం సభ్యత్వాలను ఆయన అందించి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలు, రైతులకు అనేక హామీలు ఇచ్చి అన్నింటినీ విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు మంచాల మధు, రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీశీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పాండురెడ్డి, రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

యాదగిరిగుట్ట : రాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న క్రాంతి యూత్ అధ్యక్షుడు రమేశ్

యాదగిరిగుట్ట, మార్చి 8 : పట్టణానికి చెందిన బొమ్మనబోయిన రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. రాజు కుటుంబాన్ని క్రాంతి యూత్ అధ్యక్షుడు వాసం రమేశ్ శనివారం పరామర్శించి రూ.20 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలోయూత్ సభ్యులు రాజేశ్వర్‌రెడ్డి, చిట్యాల చిరంజీవి, కన్నా రాజుగౌడ్, ముత్యాలు, మధుకర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులను సన్మానిస్తున్న పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి

రాజాపేటలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలకు సన్మానం



బీబీనగర్ ఎయిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఘనంగా మహిళా దినోత్సవం

యాదగిరిగుట్ట, మార్చి 8 : మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులను పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ కో ఆప్షన్ సభ్యురాలు గోర్ల పద్మ, రిజ్వానా, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ముక్కర్ల అండాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతిను పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముక్కర్ల సతీశ్‌యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాబా, నాయకులు గడ్డం చంద్రం, షేక్ దావూద్, యాకుబ్, వాసం రమేశ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ గోపగాని బాలమణీ, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాల లక్ష్మి, మహిళా నాయకులు మాడోతు రాణి, ఆడెపు రమాదేవి, బూర్గు భాగ్యమ్మను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, నాయకులు కాకల్ల ఉపేందర్, బెడిదే వీరేశం, మాడోతు లక్ష్మణ్‌నాయక్, బూర్గు నర్సిరెడ్డి, ఎర్రగోకుల జశ్వంత్, అంకతి సుదర్శన్, గొడుగు రాజు, మొగిలి నాగరాజు తదితరులున్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు, ర్యాకల శ్రీశైలం, పొట్ట లక్ష్మి, మనెమ్మ, జయమ్మ, లక్ష్మి, పెంటమ్మ, ఎల్లమ్మ, సుగుణమ్మ, అలివేలు, సౌజన్య పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో పనిచేస్తున్న మహిళా సానిటేషన్ కార్మికులను డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, ఉపాధ్యక్షుడు ఎండి.సలీం, సభ్యులు షేక్ రియాజ్, హారీస్, నిహాల్, ఫయాజ్, జావిద్, పాల్గొన్నారు.

### హామీలను నెరవేర్చాలి : అనురాధ

వలిగొండ : మండల కేంద్రంలోని కళాకారుల భవన్‌లో మహిళలపై హింస-చట్టాల అమలు అంశంపై సెమినార్‌లో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పాల్గొని అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కర్నాటి మత్స్యారాణి, శీలం ఇందిరా, కల్కూరి లక్ష్మమ్మ, గర్దాసు నర్మద, మెట్టు లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : పట్టణంలోని క్రాంతినగర్ కాలనీలో గల సినోషిప్స్ సంస్థ యునైటెడ్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహిస్తున్న చేనేత మహిళల శిక్షణ కేంద్రంలో ఆసుయంత్రం సృష్టి కర్త, పద్మశ్రీ చింతకింది మల్లేశం సతీమణి సువర్ణ కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

బీబీనగర్ : పట్టణ కేంద్రంలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో బీఆర్ఎస్ నాయకురాలు గాదె కవిత, వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో టైగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎంలు, మహిళా ఉద్యోగులకు దుస్తులు పంపిణీ చేసి సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ గోలి ప్రణితాపింగళ్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు పిట్టల అశోక్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మంచాల రవి కుమార్, పట్టణాధ్యక్షుడు గోలి సంతోశ్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి కంచర్ల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

ఆత్మకూరు (ఎం)లో కేక్ కట్ చేస్తున్న ఉపాధి హామీ మహిళా కూలీలు

ఆలేరు టౌన్ : మహిళా దినోత్సవ వేడుకల్లో కేక్‌కట్ చేస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం సతీమణి సువర్ణ

బొమ్మలరామారం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పంచాయతీ కార్మికుల ర్యాలీ

## ఇంద్రపాలనగరాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి : సీపీఎం

ఆసీఫ్ నహర్ కాల్వ తూమును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట, మార్చి 8 : ఇంద్రపాలనగరం గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. సీపీఎం పోరుబాటలో భాగంగా శనివారం మండలంలోని ఇంద్రపాలనగరంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 120 ఏండ్ల క్రితం నిర్మించిన ఆసీఫ్‌నహర్ కాల్వ, తూములు శిథిలావస్థకు చేరుకున్నాయని మరమ్మతులు చేయించి, కొత్త బ్రిడ్జి నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. వేల ఎకరాలకు సాగునీరందిస్తున్న కాల్వ పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వి